# విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శుక్రవారం 23 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## ప్రధాని మోదీ ఉక్రెయిన్ పర్యటనపై ప్రపంచదేశాల చూపు...!



ప్రధాని నరేంద్ర మోదీ 2014లో పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటిదాకా 78 విదేశీ పర్యటనలు చేశారు.ఒక దేశ ప్రధాని ఇలా విదేశీ పర్యటనలు చేయడం సాధారణమైన విషయమే కాబట్టి ఎవరూ ఆ పర్యటనల గురించి అంతగా పట్టించుకోలేదు! కానీ.. ఇప్పుడు ప్రపంచం చూపంతా మోదీపైన, ఆయన ఉక్రెయిన్ పర్యటనపైనే ఉందంటే అతిశయోక్తి కాదు! అమెరికా, యూకే, చైనాలాంటి దేశాల్లాగా.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ ఎటూ మొగ్గు చూపకుండా వ్యవహరించడమే ఈ ఆసక్తికి కారణం!! ఆ కారణంతోనే అమెరికా, యూకే, యూరప్ దేశాలు.. యుద్ధాన్ని ఆపేలా పుతిన్‌ను ఒప్పించాలని ప్రధాని మోదీని ఇన్నాళ్లుగా కోరుతున్నాయి.రెండు దేశాలనూ శాంతిచర్చలకు తేవాలని అప్పీలు చేస్తున్నాయి. "ఇది యుద్ధాల శకం కాదు" అని గతంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను.. ఎలాంటి సమస్యనైనా చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలన్న ఇండియా వైఖరిని.. అమెరికా విదేశాంగ శాఖ అధికారి ఒకరు ఇటీవలే గుర్తుచేశారు. పుతిన్‌తో తనకున్న ప్రత్యేక భాగస్వామ్యాన్ని ఉపయోగించి యుద్ధ విరమణకు ఒత్తిడి తేవాలని మోదీని ఆమె కోరారు. అయినా భారత్ ఆయా దేశాల విజ్ఞప్తులను పెద్దగా పట్టించుకోలేదు. పైగా.. వ్యూహాత్మకంగా రష్యా నుంచి చౌకగా చమురు దిగుమతి చేసుకుంటోంది.ఆ దేశం నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తూనే ఉంది. అదే సమయంలో మానవతా సాయం కింద.. అత్యవసర ఔషధాలు, జనరేటర్లు వంటివాటిని ఉక్రెయిన్‌కు ఈ రెండేన్నరేళ్లుగా పంపిస్తూ తటస్థంగా వ్యవహరిస్తోంది. అయితే, ఉక్రెయిన్‌కు సాయం సంగతి ఎలా ఉన్నా.. రష్యా నుంచి చమురు, ఆయుధాల కొనుగోలుపై యూరప్ దేశాలు మొదట్నుంచీ కినుకగానే ఉన్నాయి. అంతర్జాతీయ ఆంక్షలను సైతం పట్టించుకోకుండా వాటిని కొనుగోలు చేయడం ద్వారా పుతిన్ యుద్ధకాంక్షకు భారత్ ఆజ్యం పోస్తోందని విమర్శిస్తున్నాయి. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో.. మోదీ ఉక్రెయిన్ పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.అంతేకాదు.. యుద్ధం మొదలయ్యాక రెండు దేశాల్లోనూ (రష్యా, ఉక్రెయిన్) పర్యటించిన పెద్ద దేశాధినేత ఇప్పటిదాకా ఎవరూ లేరు. ఆ ఘనత కూడా మోదీకి దక్కనుంది. కీలకమైన పర్యటనలో మోదీ.. ఇరు దేశాలనూ శాంతి చర్చల టేబుల్ వద్దకు తీసుకురాగలరా? లేక.. ఉక్రెయిన్‌కు సాయంతోనే సరిపెడతారా? లేక రష్యాతో మాట్లాడి యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానని జెలెన్‌స్కీకి చెబుతారా? అంటే.. వేచి చూడాల్సి ఉందని రాజకీయ నిపుణులు అంటున్నారు. ఉక్రెయిన్ మాత్రం.. మోదీ పర్యటనపై అత్యంత ఆశావహంగా ఉంది. యుద్ధంతో దెబ్బతిన్న తమ ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించుకోవడంలో భారత్ సాయాన్ని ఆశిస్తోంది. నెలరోజుల కిత్రం జెలెన్ స్కీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అంద్రేయ్ యెర్మాక్ మన జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోభాల్‌కు ఫోన్ చేసి ఉక్రెయిన్ శాంతి సాధనలో మోదీ కీలకపాత్ర పోషిస్తారన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

## నీటి సరఫరా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై టీటీడీ కసరత్తు...




తిరుమలలో నీటి వినియోగంపై ఆంక్షలు విధిస్తూ టీటీడీ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తిరుమలలో నీటి సరఫరాపై ఆంక్షలు అన్న వార్త వెలువడగానే అటు భక్తులు, ఇటు స్థానికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయ్యింది.ఈ క్రమంలో నీటి ఆంక్షలపై టీటీడీ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు మున్సిపల్ అధికార్లతో టీటీడీ ఈవో సమావేశమయ్యి, తిరుమలకు కావాల్సిన నీటి కేటాయింపులు పెంచేందుకు చర్చకు జరపనున్నట్లు సమాచారం.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మైనర్ మావోయిస్టు...



మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా బెటాలియన్ 01లో పి ఎల్ జిఏ క్రియాశీలక సభ్యునిగా కొనసాగుతున్న ముఖేష్ కోర్సా(16) అలియాస్ సూర్యం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఛత్తీస్‌గఢ్, సుకుమా జిల్లా, జాగురుగుండా పోలిస్టేషన్ పరిధిలోని సిల్గర్ గ్రామానికి చెందిన ముఖేష్ అనే మైనర్ బాలుడు 2023 లో మావోయిస్టు ఉద్యమానికి ప్రబావితుడై మావోయిస్టు పార్టీలో చేరాడు. పలు కేసులలో నిందితుడిగా ఉండటమే కాకుండా.. గతములో అనేక ప్రభుత్వ వ్యతిరేక సంఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు మల్కన్‌గిరి పోలీసులు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ – ఒడిస్సా ప్రభుత్వాలు లొంగిపోయిన మావోయిస్టుల కోసం చేపట్టిన పలు పథకాలకు ఆకర్షితుడై మావోయిస్టుల సిద్దాంతాల నుంచి తిరిగి జనజీవ స్రవంతిలో కలుస్తున్నట్లు ముఖేష్ కోర్స పేర్కొన్నాడు.

### రాజన్న ఆలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారుల

## ఆకస్మికంగా సోదాలు



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా సోదాలు చెపట్టారు.దేవస్థానంలోని ప్రధాన విభాగాలలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులతో గురువారం ఏసీబీ అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి రాజన్న ఆలయానికి చేరుకున్నారు. ఏసీబీ కరీంనగర్ రేంజ్ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో గోదాము విభాగంలోని సరుకుల శాంపిళ్లను సేకరించారు. అలాగే ప్రసాదాల తయారీలోనూ వినియోగిస్తున్న సరుకుల శాంపిళ్లను తీసుకున్నారు. అలాగే తూనికలు, కొలతలు, ఆహార భద్రత, ఆడిట్ శాఖలకు చెందిన అధికారులు వివిధ అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ రాజన్న ఆలయంలోని పలు విభాగాలలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల మెరకు దాడులు జరిపామని తెలిపారు. తూనికలు కొలతలు, ఫుడ్ సేఫ్టీ, ఆడిట్ అధికారులతో కలిసి విచారణ చేపడుతున్నామని వివరించారు. తనిఖీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు– స్పష్టం చేశారు. దాడుల్లో సిఐలు కృష్ణకుమార్, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా పండుగ తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు...!




దసరా పండుగ తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించే చాన్స్ ఉంది. నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుంచి సుమారు పది రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.ఈలోపు తుది ఓటరు జాబితా, రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయడంపై దృష్టి పెట్టింది. అందులో భాగంగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్‌తో పంచాయతీ అధికారులు భేటీ అయి, ఫైనల్ ఓటరు జాబితా తయారు చేయడంపై షెడ్యూలు విడుదల చేశారు. అయితే, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల మేరకే ఎన్నికలు నిర్వహించడమా? లేకపోతే రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలకు వెళ్లడమా?అనే విషయంపై మల్లగుల్లాలు పడుతున్నట్టు తెలుస్తున్నది.రాష్ట్రానికి అందిన ఓటరు లిస్టు...కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఓటరు జాబితా అందడంతోనే స్టేట్ ఎన్నికల సంఘం రంగంలోకి దిగింది. పంచాయతీరాజ్ శాఖ ఆఫీసర్లతో సమావేశమై వార్డులు, గ్రామాల వారీగా ఓటరు జాబితాను తయారుచేసి, పబ్లిష్ చేసేందుకు షెడ్యూలు విడుదల చేశారు. వచ్చే నెల 21న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. ఆ తర్వాతే రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను పెంచడమో లేకపోతే యథావిధిగా కొనసాగించడమో నిర్ణయించే అధికారం ప్రభుత్వం పరిధిలో ఉంటుంది. రిజర్వేషన్లు ఫైనల్ అయ్యాక దసరా (అక్టోబరు 12) తర్వాత ఎన్నికలకు షెడ్యూలు విడుదల చేస్తారనే టాక్ ఉంది. ఒకసారి షెడ్యూలు ఇచ్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియ దాదాపు 10 రోజుల్లో పూర్తవుతుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు.రెండు ప్లాన్లతో అధికారులు రెడీ...ఎన్నికల నిర్వహణపై ఆఫీసర్లు రెండు రకాల ప్లాన్లతో సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తున్నది. 1.ప్రస్తుత బీసీ రిజర్వేషన్ల మేరకు ఎన్నికలు నిర్వహించడం, అందుకు తుది ఓటరు లిస్టు ప్రకటించిన పక్షం రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడం 2. రిజర్వేషన్లు పెంచి ఎన్నికలకు వెళ్లడం, అందుకోసం ముందుగా కుల గణన చేయాలి. దానిని పూర్తి చేసేందుకు కనిష్టంగా 2 నుంచి 3 నెలల సమయం పడుతున్నది. ఒకవేళ కుల గణన చేసి, రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలంటే ఈ ఏడాది చివర లేదా కొత్త ఏడాది మొదట్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. సర్పంచులు, వార్డుమెంబర్ల పదవీకాలం ముగియడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో జీపీలు కొనసాగుతున్నాయి. 6 నెలలలోపు ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్స్ ఆగిపోయే ప్రమాదం ఉంది. అందుకని సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత ఇంతవరకు లోకల్ బాడీలకు కేంద్రం నుంచి గ్రాంట్స్ రాలేదు. ఇప్పుడు గ్రాంట్స్ కోసం కేంద్రం వద్దకు వెళ్తే స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయనే ప్రశ్నలు ఉత్పన్నం కానున్నాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తపై

## పోలీసుల క్లారిటీ..




గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో ఓ వార్త బాగా వైరల్ అవుతోంది.. అదేంటంటే రాత్రి వేళ్లలో ప్రయాణించే ఒంటరి మహిళలకు ఏ వాహనం దొరక్క పోతే.. పోలీసులకు ఫోన్ చేయండి.వారు వాహనం ఏర్పాటు చేస్తారని ఫోన్ నంబర్లతో సహా ప్రచారం జరుగుతోంది.. దీనిపై సిటీ పోలీసులు స్పందించి క్లారిటీ ఇచ్చారు.రాత్రివేళల్లో ఒంటరి మహిళలు వాహనాలు దొరక్క పోతే.. పోలీసులు ఉచిత వాహన పథకం ప్రారంభించారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది..ఇది ఫేక్ న్యూస్..కొందరు కావాలనే మిస్ లీడ్ చేస్తున్నారు..సోషల్ మీడియాలో ప్రజలు నమ్మొద్దని చెబుతున్నారు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు. ఇలాంటి ఫేక్ న్యూస్ ను ఎవరూ ప్రచారం చేయకూడదని హెచ్చరించారు.రాత్రి 10గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఒంటరి మహిళలు వాహనాలు దొరకని పక్షంలో పోలీసులు ఉచిత వాహన పథకాన్ని ప్రారంభించారు. సాయం కోసం 1091, 7837018555 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వాహనం ఏర్పాటు చేస్తారు అని సోషల్ మీడియాలో తెగ ప్రచారం సాగుతోంది.. సమీపంలోకి %ూజ=% వాహనం, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తారని ప్రచారం జరుగుతోంది. 7837018555 నంబర్ తెలంగాణ పోలీసులకు సంబంధించి కాదు.. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఫేక్ అని ప్రజలు ఎవరూ నమ్మొద్దని హైదరాబాద్ సిటీ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు.రాత్రి వేళల్లో ప్రయాణించేవారు ఎవరైన ఎమర్జెన్సీ టైంలో 100 కి డయల్ చేయాలని రాచకొండ పోలీసులు సూచించారు.

## హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా...



**-ఆంక్షలు లేని రైతు రుణ మాఫీ కావాలి...**
**-రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ...**
**హుజురాబాద్,ఆగష్టు22( మన వార్త ప్రతినిధి సాగర్ )**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పిలుపు మేరకు హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంక్షలు లేని రైతు రుణ మాఫీ కొసం ధర్నా నిర్వహించారు. రైతు రుణ మాఫీ కొసం చేపట్టిన దర్నాలో జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరిగేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ ఛైర్మన్ గందె రాధిక-శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు,పీ ఎ సీ ఎస్ అధ్యక్షులు,ఎం పీ పిలు,జెడ్ పీ టి సి లు, సమన్వయ కమిటీ అధ్యక్షులు,అన్ని గ్రామాల సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మార్కెట్ కమిటీ అధ్యక్షులు,డైరెక్టర్లు, కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,అన్ని సంఘాల అధ్యక్షులు,వైస్ చైర్మన్లు,డైరెక్టర్లు,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా టీ సేఫ్ యాప్ మంత్రి సీతక్క



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22( మన వార్త ప్రతినిధి)**
మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ. మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు.మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు.మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22( మన వార్తా ప్రతినిధి )**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కలుసుకున్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో మంత్రివర్యులు దామోదర రాజనర్సింహతో పాటు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు ఉన్నారు

## మండల కేంద్రంలో నుండి బయలుదేరిన మాల మహానాడు ఆఫ్ ఇండియా



**గంభీరావుపేట ఆగస్టు 22 మన వార్త ప్రతినిధి**
సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ దోసల చంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకువ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అని నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తేయాలని కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని వాటిలో భాగంగానే దళితులను విభజించి పాలించాలని బిజెపి పార్టీకి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని స్థానిక ఎన్నికల్లో ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టేకుమల్ల బాలయ్య గాదం శంకర్ తోడేటి సుదర్శన్ జీడి రమేష్ జిడీ అనంతరాములు దాసరి యాదగిరి మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగలకు12 శాతం అమలు చేయాలని సిఎం కు చంద్ర శేఖర్ వినతి



**జహీరాబాద్, ఆగష్టు 22 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో, ప్రజా సంక్షేమ పథకాలలో మాదిగ సామాజిక కుల ప్రజలకు12 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాజీ మంత్రి, జహీరాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చంద్ర శేఖర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. పెరిగిన రాష్ట్ర జనాభా దృష్ట్యా మాదిగలు12 శాతం ప్రజలు ఉన్నారని, ఎస్సీ వర్గీకరణ కు త్వరితగతిన చర్యలు చేపట్టాలని, పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సియం కు అందించారు. ఎస్సి వర్గీకరణ 30 ఏళ్ల పోరాటమని, నాటికి నేటికి జనాభా పెరిగిందని, దానికి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పెరిగిన జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగలు ఎక్కువగా రిజర్వేషన్లు అందుకోకుండా నష్టపోతున్నారని సిఎం కు తెలిపారు.

## గంజి వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి..



**-పనుల పరిశీలనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా....**
**-బోయినపల్లి జడ్పీ స్కూల్ భవనం, పీహెచ్ సీ తనిఖీ...**
**వేములవాడ, ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
బోయినపల్లి నుంచి వేములవాడ రోడ్డులో గంజి వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంజి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు ఎక్కడి దాకా పూర్తి అయ్యాయో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.అక్కడి నుంచి నేరుగా బోయినపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాల భవనంలో తరగతి గదులు, టాయిలెట్స్ తదితర పనులు పరిశీలించి, కావాల్సిన మరమ్మత్తులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డీఈఓ రమేష్ కుమార్ ను ఆదేశించారు. నూతన విద్యాలయాన్ని అక్కడికి తరలించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రక్త పరీక్షల గది, ఫార్మసీ గది, లేబర్ రూం పరిశీలించారు. అనంతరం ఓపీ రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంత మంది రోగులు వచ్చారు? ఎందరికి రక్త పరీక్షలు చేశారని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటల వరకు 11 మంది రాగా, ఒకరికి రక్త పరీక్ష చేసినట్లు కలెక్టర్ దృష్టికి డాక్టర్ తీసుకెళ్లారు. మందులు, టెస్ట్ కిట్లు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడ జిల్లా పరిషత్ సీఈఓ వినోద్, ఎంపీడీఓ జయశీల, వైద్యాధికారి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండలంలో విస్తృత పర్యటన చేసిన మాజీ మంత్రివర్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 ( మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్ లో పలు అనారోగ్యాల కారణాలకు గురైన వ్యక్తులను పరామర్శించిన డైనమిక్ లీడర్ వనమా రాఘవేందర్ రావు సుజాతనగర్ లోపెద్ద మల్ల నరేందర్ రైతు సమన్వయకర్త తల్లి ఇటీవల కాలంలో కాలుకు ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి పొందుతున్న వారిని వారి ఇంటికెళ్లి వారి యోగక్షేమం అడిగి తెలుసుకుని ఆరోగ్యం పట్ల తగు సిద్ధ వహించాలని సలహాలు సూచనలు ఇచ్చిన వనమా రాఘవేంద్రరావు సీతంపేట బంజర వాస్తవ్యులు శ్రీ గుగులోత్ నెహ్రూఆత్మ కమిటీ డైరెక్టర్‌గారిని వారికి అయినా కాలు కి అయిన గాయాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలనికాలు కింద పెట్టకుండా మెదపకుండా కదలకుండా డాక్టర్స్ సలహాలు చూసిన మేరకు నడుచుకోవాలని సూచిస్తూ రైతు బంధు మరియు రైతు రుణమాఫీ కానీ మరికొందరు రైతులను ఓదార్చి త్వరలోనే మేము మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది పరిష్కారం చేసి చూపిస్తానని వారికి హామీ ఇస్తూ అభయాన్ని ఇచ్చిన ఆత్మబంధువు ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన రాఘవపురం నివాసి గరికే సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి నాగేంద్రమ్మ యోగక్షేమాలను అడిగి తెలుసుకుని తరికే సాంబయ్య చాలా మంచివారు అని వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఏ అవసరం వచ్చినా అన్న అని నేనున్నానని ధైర్యాన్ని కల్పిస్తూ సహనంతో ఉండమని పలు సూచనలు చెప్పిన ధైర్యశాలి. స్టేషన్ బేతపూడి గ్రామ వాసులు సీనియర్ నాయకులు నాణ్య నాయక ఇటీవల కాలంలో గొంతు క్యాన్సర్ తో మరణించడం జరిగింది.

## ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి..



**-జిల్లాలో మొత్తం అర్జీలు 42,941...**
**-రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల అవగాహన...**
**వేములవాడ, ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వాటిని ఏ విధానంలో పూర్తి చేయడం, యాప్ లో వివరాల నమోదు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మొత్తం కలిపి 42,941 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు.దరఖాస్తుల స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి, యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు.సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో బృందాలు పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేయాలని వివరించారు. రెగ్యులర్ చేసే భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు , హెరిటేజ్ బిల్డింగ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల భూముల వివరాలు అందరి వద్ద సమాచారం ఉండాలని స్పష్టం చేశారు. నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు గురి కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ డీటీసీపీఓ అన్సారీ, రూరల్ నోడల్ ఆఫీసర్, వీటీడీఏ సీపీఓ రాజ్ కుమార్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీ బేగ్, రెవెన్యూ అధికారులు, ఎం.పి. ఓ.లు, ఇరిగేషన్ ఏ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో మెగాస్టార్ ఫ్యామిలీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఆగస్టు 22( మన వార్త ప్రతినిధి )**
మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు తిరుపతి గురువారం ఉదయం శ్రీవారి మేల్కొలుపు సేవ అయిన సుప్రభాత సేవలతో కుటుంబ సభ్యులతో కలిసి ముక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అంద జేశారు. చిరంజీవిని పట్టు వస్త్రాలతో వేదపండితులు సత్కరించారు. చిరంజీవి జన్మదినం సందర్భంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన చిరంజీవిని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఆయనతో కలిసి ఫొటోలు దిగేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. చిరంజీవితో కలిసి ఆయన సతీమణి సురేఖ, మనవ రాలు స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరకున్నారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. బుధవారం రాత్రి తిరుమల లోని ఫీనిక్స్ అతిథి గ్రుహంలో బస చేసి గురువారం ఉదయం సుప్రభాత సేవలో స్వామివారిని దర్శించుకున్నారు

## సహాయ నిధుల చెక్కుల పంపిణీ...



**గంభీరావుపేట ఆగస్టు 22 మన వార్త ప్రతినిధి**
ముచ్చార్ల గ్రామంలో వెంకటేశంకు 60 వేల రూపాయల చెక్కును మరియు నర్మాల గ్రామంలో ఒరుగంటి అఖిల కు 22 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యుండి హమీద్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి గార్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం నిధుల చెక్కులను అందజేయడం,జరిగింది ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నిరుపేదలను ఆదుకోవడంలో ప్రత్యేకతను చాటుకున్నారు వారికి కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు ,గత ప్రభుత్వం సీఎం ఆర్ ఎఫ్ బిల్లులను పేదవారికి అందకుండా పెండింగ్లో పెట్టారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలతో పాటు నిరుపేదలకు సీఎం నిధులను ఇవ్వడం జరుగుతుంది లక్ష రూపాయల పైచీలకు కూడా ఇవ్వడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం పేదలు అనారోగ్య భారీన పడి ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం సీఎం నిధుల ద్వారా పేదలకు అండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తూ అందులో భాగంగా ఆరోగ్యశ్రీ నిధులను 10 లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు కొత్తగా 161 రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చడం కాంగ్రెస్ ప్రజాపాల న గొప్పతనం అంటూ అభివర్ణించారు నిరంతరం ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారి జీవితాలలో వెలుగు నింపడం కోసం నిరంతరం పనిచేస్తున్న సిరిసిల్ల ముద్దుబిడ్డ ఈ నియోజకవర్గ ఇంన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు మండల అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులకు కార్యకర్తలకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు హమీద్ తెలిపారు, మాజీ ఎంపీటీసీ నాగయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో దోపిడీ పాలన దొంగ పాలన దొర పాలన అవినీతి పాలన చూసాం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రజా పాలన చూస్తున్నాం పాలకులే ప్రజలకు సేవకులుగా పనిచేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నర్మాల గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు,ఇట్టి కార్యక్రమం.

## రాజన్న దర్శనానికి వస్తే అనారోగ్యానికి గురి కావాల్సిందేనా...!



**వేములవాడ ఆగస్టు 22 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి నిత్యం వేలాదిమంది వివిధ రాష్ట్రాల నుంచి రాజన్న దర్శనానికి వస్తుంటారు. ఇలాంటి సందర్భంలో చంటి పిల్లల నుండి ముసలి వారి వరకు రాజన్నకు తలనీనాలు సమర్పించి ధర్మగుండంలో స్నానం ఆనవాయితీగా వస్తుంది. ఇలాంటి సందర్భంలో కోనేటిలో స్నానం చేయడానికి వెళ్లిన భక్తులు అనారోగ్యానికి గురయ్యే సందర్భం ఎదురయింది. ధర్మగుండంలో ఉన్న నీరు అపరిశుభ్రంగా ఉ ఒడటం మరియు దుర్వాసన రావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి అనారోగ్యానికి గురవుతున్నామని వారు ఆవేదన చేశారు. రాజన్న దర్శనానికి వస్తే అనారోగ్యంకి గురికావాల్సిందేనా అని వాపోయారు. కొంతమంది భక్తులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి ఆనవాయతులో భాగంగా తమ కుటుంబానికి చెందిన చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో స్థానం చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ధర్మగుండంలో కలుషితమైన నీటి తో దుర్వాసన, నీటి రంగు మారడంతో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అనేక వ్యాధులు రావడం ఖాయమని అన్నారు. ఇకనైనా ఆలయ అధికారులు దీనిపై దృష్టి సారించి ధర్మగుండంలో ఎప్పటికప్పుడు నీటిని పరిశుభ్రంగా ఉంచినట్లయితే బాగుంటుంది అని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం..

**-ముస్లిం మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...**
**-రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్...**



**వేములవాడ, ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

తెలంగాణ రాష్ట్రంలోని ఆస్తులను పరిరక్షిస్తూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం మా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని,తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ అన్నారు. వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్ గురువారం హైదరాబాదులోని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకము కలిశారు. శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ఇటీవలే వేములవాడ పట్టణ ముస్లిం కమిటీకి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా గెలుపొందిన మొహమ్మద్ అక్రమ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని వక్ఫ్ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వక్ఫ్ భూములను సర్వే చేయించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై జిల్లా కలెక్టర్ తో చర్చించి రిజిస్ట్రేషన్ లను రద్దు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో బషీర్ భాయ్, కలీం పాషా, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన జెడ్పి సిఈఓ విద్యాలత



**హసన్ పర్తి ఆగస్టు 22(మనవార్త ప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలోని బృహత్ ప్రకృతి వనం ఆవరణలో నాటుదాం ఒక చెట్టు -అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత మొక్కలు నాటారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్లాంట్ ఫర్ మదర్, నాటుదాం ఒక చెట్టు- అమ్మ పేరు మీదలో బాగంగా గురువారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో సిఇఓ విద్యాలత మొక్కలు నాటి, నీరు పోశారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, మండల ఏపిఓ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి హేమలత,టిఎ శివప్రసాద్,ఎఫ్ఎ వల్లాల నరేష్,కారోబార్ చాతల్ల సదానందం,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని

### ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు




**గంభీరావుపేట ఆగస్టు 22(మన వార్త ప్రతినిధి)**

గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారుఅనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దవేని వెంకట యాదవ్ , సెస్ డైరెక్టర్ గౌరి నేని నారాయణరావు, లింగం యాదవ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, శేఖర్ గౌడ్, బట్టు శంకర్, చీరలవెంకట స్వామి గౌడ్, సురేందర్ రెడ్డి, గడ్డి హరీష్, గంధ్య డాప్ రాజు, ఎగదండి స్వామి, ఈరవేణి శివయ్య, పిట్ల బాబు, మేడ రవి, లింబయ్య గారి శ్రీనివాసరెడ్డి, చిలుక ప్రశాంత్, చిట్టెంపల్లి రాజు, దండ వేణి మీను, సింగారపు నాగరాజుగౌడ్, వహీద్, కుతుబ్, దోసెల శంకర్, తో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి జయంతి వేడుకలు



**గంభీరావుపేట ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి)**

గంభీరావుపేట మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున రాజా బహదూర్ వెంకటరామ్ రెడ్డి జయంతి వేడుకలు మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కూరెల్లి రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, మద్దుల రాజిరెడ్డి, అంజిరెడ్డి, రాజిరెడ్డి తో పాటు పలువు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్టియు తోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

**-ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి**



**గజ్వేల్ ఆగస్టు 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జగదేవపూర్ మండలంలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి,రాత్లావత్ బొద్దు ఆధ్వర్యంలో నిర్వహించిన పిఆర్టియు సభ్యత్వ సేకరణలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ గత 54 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు సంఘం మాత్రమేనని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల సమస్యలన్నీ పి ఆర్ టి యు తోనే పరిష్కారమవుతాయని ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు.గురువారంజగదేవపూర్ మండలంలో వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్,కేజీబీవీ, బాలికల పాఠశాల మొదలగు పాఠశాలలో సభ్యత్వ సేకరణలో ఎమ్మెల్సీ పాల్గొన్న సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సమస్యలు ప్రస్తావిస్తూ త్వరలోనే ఉపాధ్యాయులకు మూడు డి ఏ లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని, మెరుగైన పిఆర్సి కోసం పిఆర్టియు సంఘం ప్రాతినిథ్యం చేసిందని, ప్రాథమిక పాఠశాలల్లో 5600 ప్రధానోపాధ్యాయుల పోస్టులు కొత్తవి మంజూరు చేసి పదివేల పోస్టులకు మొత్తం పెంచి జీవోలు11, 12 లను సవరింప జేయించి అర్హత కలిగిన వారు కూడా పిఎస్ హెచ్ఎంలుగా పదోన్నతులు పొందుటకు ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పిస్తామని ఎమ్మెల్సీ తెలిపారు.ఈ సభ్యత్వ సేకరణలో ఎమ్మెల్సీ తో పాటు పిఆర్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు . శశిధర్ శర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు.శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి .ప్రభాకర్, మండల కార్యవర్గ సభ్యులు మోతిరామ్, నగేష్, నరేందర్ రెడ్డి,రవీందర్ నాయక్, భగవాన్ రెడ్డి, నాగార్జున్ సాగర్,రిటైర్డ్ ఉపాధ్యాయులు జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా



**గజ్వేల్ ఆగస్టు 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా గురువారం ఇటిక్యాల గ్రామానికి చెందిన కుమ్మరి సత్యనారాయణ లక్ష్మి కూతురు నవ్యశ్రీ వివాహానికి స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్ గుప్తా చేతుల మీదుగా పూస్తె మట్టెలు అందజేశారు.సందర్భంగా గ్రామంలో జరిగే ప్రతి వివాహానికి పుస్తె మట్టెలు అందజేస్తు గ్రామ ప్రజల కష్ట సుఖాలను పంచుకుంటూ ప్రజల కోసం నిత్యం నిరంతరంగా కృషి చేస్తు అన్న అంటే నేనున్నా అంటూ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటున్న ఏకైక నాయకులు మా గ్రామ ముద్దు బిడ్డ మా సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా అని గ్రామ ప్రజలు కొనియాడారు.అనంతరం రావికంటి చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ గ్రామ ఆడ బిడ్డలకు ఎప్పుడు అండగా ఉంటానని చెప్పారు.నేను సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని అన్నారు.గ్రామంలో ఇప్పటి వరకు 73 మంది పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు అందజేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక కార్యక్రమాలు చేయడం నా కర్తవ్యమన్నారు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ డైరెక్టర్ వెడపల్లి వెంకటయ్య, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ మల్లం జానకిరాములు.గ్రామ శాఖ అధ్యక్షులు నర్సోల స్వామి.యూత్ నాయకులు తుమ్మ భాస్కర్ ఎండి కుమార్ ఎడపల్లి సత్యం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి వేస్తే ఉరి అన్న ద్రోహులు ధర్నా చేయడం సిగ్గుచేటు



**-మన ప్రియతమ ముఖ్యమంత్రి అందరికి త్వరలోనే రుణమాఫీ చేస్తారు**
**-మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్**

**గజ్వేల్ ఆగస్టు 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు వరి వేస్తె ఉరి అన్న బిఆర్ఎస్ నాయకులూ రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలాడుతున్నరని మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మండిపడ్డారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోకుండా,అధికారం పోగానే రైతుల పేరుతో ధర్నాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. 2014 సంవత్సరంలో బిఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టోలో లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి ,10సంవత్సరాలు కాలయాపన చేసి కనీసం మిత్తి పైసలు కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ధీ అన్నారు .పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ,రైతు రుణమాఫీ చేయక రైతులు ఇదేమని ప్రశ్నిస్తే, బేడీలు వేసి రైతులను వంచించింది రైతులు ఇంకా మర్చిపోలేదన్నారు .బి ఆర్ ఎస్ నాయకులూ రైతుల పేరుతో ఎన్ని డ్రామాలాడిన ,పండి బోర్లిన రైతులు మిమ్ములను నమ్మే స్తేతిలో లేరన్నారు.రైతులను వరి వేయద్దని చెప్పిన కెసిఆర్ తను మాత్రం 150 ఎకరాలలో వరి ఏసిన విషయం రైతులు మర్చిపోలేదన్నారు .బిఆర్ఎస్ నాయకులూ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు విశ్వసించారన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ,రైతుల అభివృద్ధికి పనిచేస్తుందన్నారు .సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి ఒక్కకుటుంబనికి రుణమాఫీ చేస్తుందాన్నారు .కాని కొన్ని టెక్నికల్ సమస్యల వలన కొందరికి రుణమాఫీ కాలేదన్నారు .త్వర లోనే అర్హులందరికి రుణమాఫీ ఐతాదన్నారు .ఏదైనా ఇబ్బందులు ఉంటే అగ్రికల్చర్ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు .

## ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి




**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 22, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వాటిని ఏ విధానంలో పూర్తి చేయడం, యాప్ లో వివరాల నమోదు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మొత్తం కలిపి 42,941 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తులహా స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు.హాదరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి, యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు.సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలోహా బృందాలు పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేయాలని వివరించారు. రెగ్యులర్ చేసే భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు , హెరిటేజ్హా బిల్డింగ్హా పరిధిలోవి కావని ధ్రువీకరించాలని స్పష్టం చేశారు.

## డిఫెన్స్ నకిలీ మద్యం ను పట్టుకున్న ఎక్సైజ్...



**జహీరాబాద్, ఆగస్టు 22 ( మన వార్త ప్రతి నిది టి అశోక్ కుమార్):** డిఫెన్స్ నకిలీ మద్యం బాటిల్ లను జహీరాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. జహీరాబాద్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సైనికులకు తమ వృత్తి పరంగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ప్రభుత్వం తగ్గింపు ధరలకు ఇస్తారు. అలాంటి ఖాళీ బాటిళ్ళ లో నకిలీ మద్యాన్ని నింపి డిఫెన్స్ బాటిల్స్ గా అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఘటన జహీరాబాద్ లో వెలుగులోకి వచ్చింది. కర్ణాటక రాష్ట్రం బీదర్ నుండి హైదారాబాద్ కు, తక్కువ ధరకు డిఫెన్స్ మద్యం సరఫరా చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్న ఓ వ్యక్తి 44 మద్యం బాటిళ్లను ఒక కారులో తరలిస్తుండగా కొత్తూరు బి ప్రాంతంలో ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. కారులో 100 పేపర్ బాటిల్స్ తో పాటు, బ్లాక్ అండ్ వైట్ మద్యం బాటిల్ ఉన్నాయి. బాటిల్లతో పాటు కార్ విలువ మొత్తం కలిసి రూపాయలు సుమారు 7 లక్షల 30 వేల మేరకు ఉంటుందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ ఎం శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర లు నకిలీ మద్యం ను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను అబినందించారు.

## సొంత ఖర్చులతో సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన యువనేత



**మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 22( మన వార్త ప్రతినిధి)**
రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని కుత్నేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బోడగుట్టతండలో 120మీటర్ల సీసీ రోడ్డును తన సొంత ఖర్చులతో చేపడుతున్న పనులను గురువారం బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మాజీసర్పంచ్లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం మాజీ సర్పంచ్ సేవ్యానాయక్ మాట్లాడుతూ ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని గ్రామపంచాయతీలకు సరిపడా నిధులు లేనందున తండాలో సిసి రోడ్డు లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను సర్పంచ్ సేవ్యానాయక్ అభిమన్యు రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించిన అభిమన్యు రెడ్డి ప్రజల ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశంతో ప్రజా సౌకర్యం కోసం తన సొంత డబ్బులతో సి సి రోడ్డు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు నిత్యము అండగా ఉంటున్న అభిమన్యు రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, తీర్మాలపూర్ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, యూత్ వింగ్ మండల్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు, వార్డుమెంబెర్స్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయుడి అడుగు జాడ లో మనం కలిసి నడుద్దాం



**మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి )**
ఆంజనేయుడి అడుగు జాడ లో మనం కలిసి నడుద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ గురువారం మహబూబ్ నగర్ పట్టణం లోని, పాల్కొండ తాండా లో నూతనంగా ప్రతిష్ఠించిన పర్వత సంజీవరాయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ మహెూత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ఆలయం అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కలిసి మెలిసి జీవించాలని, రాముడికి నమ్మిన బంటు ఆంజనేయ స్వామి అని, ఆయనను నమ్మిన వారికి ఆ రాముడి ఆశీస్సులు కూడా మెండుగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త రఘు నాయక్ రుడావత్, సుధాకర్ రెడ్డి, ఫకీరా నాయక్ , బలరాం నాయక్, గోవింద్ నాయక్ ఖాజా నాయక్, తదితరులు పాల్గొన్నారు

## బాలికను గొంతు కోసిన గుర్తు తెలియని దుండగుడు



**-జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఘటన...**
**-నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు...**
**మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి).**
ఇంటి ఎదుట ఆడుకుంటున్న బాలిక గొంతు కోసిన ఘటన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో చోటుచేసుకుంది. మహబూబ్ నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపిన కథనం ప్రకారం శ్రీనివాస కాలనీకి చెందిన సిరి అనే బాలిక శ్రీనివాస కాలనీ పార్కులో ఆడుకుని రాత్రి 7 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చింది. అదే సమయంలో పాప ఇంటికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి పదునైన ఆయుధంతో బాలిక గొంతు కోసి పరారయ్యాడు. అలాగే రక్తంతో ఇంట్లోకి వెళ్లిన పాపను గమనించిన తల్లి వెంటనే చికిత్స కోసం స్థానిక ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. దీంతో బాలికకు వెంటనే వైద్యం చేసిన ఆసుపత్రి సిబ్బంది ఎటువంటి ప్రమాదం లేదన్నారు. నిందితుడు కోసం గాలిపు చర్యలు చేపడుతున్నామని అలాగే సీసీ 4టేజీలు పరిశీలిస్తున్నామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి వెల్లడించారు.

## బారాస చేపట్టిన ధర్నా హాస్యాస్పదంగా ఉందన్న మండల కాంగ్రెస్ ...



**సైదాపూర్ ఆగస్టు22 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేయాలని ఏర్పాటు చేసిన ధర్నా హాస్యాస్పదం గా ఉందని సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్ అన్నారు. మండలంలో గురువారం చేపట్టిన ధర్నాకు రుణమాఫీ అయిన రైతులు రావటం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు. భారసా పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి స్కాములు స్కీములు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పుడు మండలంలో ఉన్న నాయకులు తమ ఉనికిని కోల్పోతున్నామని తెలుసుకొని రుణమాఫీ అయిన రైతులందరని తీసుకొచ్చి ధర్నా చేపడుతున్నారని దుయ్యపట్టారు.

## ఉపాధ్యాయులకు ఘణంగా సన్మాన కార్యక్రమం...



**సైదాపూర్ ఆగస్టు 22 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
వెనకపల్లి సైదాపూర్ మండల ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా సైదాపూర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ యొక్క సేవలను ఇంతకంటే ఉన్నతంగా వినియోగించి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని, వారి అమూల్యమైన సేవలను విద్యార్థులకు అందించి, విషయాలను కూలంకషంగా వివరిస్తూ విద్యార్థులకు సలహాలు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతము పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను కూడా సన్మానించడం చేశారు . గురువారం ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# రుణమాఫీపై భగ్గుమన్న బిఆర్ఎస్...



**-అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో, బైఠాయింపు.**
**-అదుపులోకి తీసుకున్న పోలీసులు.**
**జమ్మికుంట, ఆగస్టు 22( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని ప్రభుత్వంపై బీఆర్ఎస్ భగ్గుమంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీ ఆర్ ఎస్ నాయకులు గురువారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్నారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీసులు ధర్నా కొనసాగిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని వ్యాన్ లో ఎక్కించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పి కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. హరీష్ రావు 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తేనే రాజీనామా చేస్తానని చెప్పారని దానిని గమనించాలని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో 100 శాతం రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల అధ్వర్యంలో వైద్య శిబిరం..



**జమ్మికుంట, ఆగస్టు 22(మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని, మున్సిపల్ అర్బన్ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల వైద్య సిబ్బంది డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని, మున్సిపల్ అర్బన్ ప్రాంతాలలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. కొత్తపల్లి పరిధిలోని 17, 18 వ వార్డులలో వైద్య శిభిరం నిర్వహించి 64 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. 4 గురు జ్వర పీడితులను గుర్తించి వారి రక్త పూతల నమూనాలను వ్యాధి నిర్ధారణ పరీక్షలకు కొరకు ల్యాబ్ కి పంపించారు. అదేవిధంగా జమ్మికుంట అర్బన్ ఏరియాలోని 6వ వార్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో డాక్టర్ మహెూన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించి, 58 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 3 గ్గురు జ్వర పీడితుల రక్త పూతల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ సందర్భంగా వార్డులలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగహన కల్పించారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగహన కల్పించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వార్డులలో ఉన్న పల్లె దవాఖానాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వార్డ్ ప్రజలకు సూచించారు. వైద్య శిబిరములలో అసంక్రిమిత వ్యాధులు అనగా బిపి మరియు షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ మహెూన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, ఏ ఎన్ ఎం లు వాణిశ్రీ, మంజుల, రజిత, ఆర్పీ లత మరియు యాదమ్మ, జయలక్ష్మి, సుజాత, రహిమాతున్నిసా తోపాటు వార్డ్ ల ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని మండల బారసా ఆధ్వర్యంలో రాస్తారోకో...



**సైదాపూర్ ఆగస్టు 22(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతు లు విధించ కుండా 2లక్షలు ఉన్న రైతు లందరికీ రుణ మాఫీ చేయాలని, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సైదాపూర్ మండలంలో బారాసా ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ బారాసా అధ్యక్షులు సోమరపు రాజయ్య మాట్లాడుతూ రైతులకు అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ అని చెప్పి షరతులు పెడుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట మీద రైతు రుణమాఫీ చేయాలని వారు అన్నారు. అనంతరం మండల తహసీల్దార్ మరియు వ్యవసాయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బారాస జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, బారాస జిల్లా రైతు నాయకులు పాక్స్ అధ్యక్షులు బిళ్ళ వెంకట్ రెడ్డి , మండల బారాస ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్ రెడ్డి , మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు. రైతు నాయకులు కార్యకర్తలు ,రైతులు పాల్గొన్నారు

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు 2 లక్షల రుణమాఫీ చెయ్యాలి




**గండీడ్ , ఆగస్టు 22 ( మన వార్త ప్రతినిధి)**
రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు ,రుణమాఫీ చెయ్యాలని ఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ మంత్రులు రుణమాఫీపై తలోమాట లెక్కలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉ ందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ ఇంకా పూర్తికాలేదని పొంగులేటి అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి మరో రూ. 12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని వెల్లడించారు. భట్టి విక్రమార్క ఓ సారి 31వేల కోట్లు అని, బ్యాంకర్ల సమావేశంలో 7,500కోట్లని చెప్పాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల చెప్పారని, ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ. 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామన్నారని, తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకుగాను 22 లక్షల మందికే మాఫీ అయ్యిందని, అంటే ఇప్పటివరకు 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారన మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ అన్నారుఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చెయ్యాలని,రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యా నాయక్ బిక్షపతి పిఎసిఎస్ డైరెక్టర్ జంగల్ల వెంకటయ్య మాజీ సర్పంచులు రాఘవేందర్ యాదవ్ కిరణ్ కుమార్ రెడ్డి బాలవర్ధన్ రెడ్డి సూర్య నాయ టిఆర్ఎస్ నాయకులు గోపాల్ అంజనేయులు కేశవులు వెంకట్ రాములు కాశీనాథ్ రెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్తూపం నుండి ఈడీ కార్యాలయం వరకు ర్యాలీ



**-పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు**
**హన్మకొండ ఆగస్టు22(మనవార్తప్రతినిధికోడెపాక (శ్రీకాంత్):**ఏఐసిసి ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అసెంబ్లీ వద్ద ఉన్న గన్ పార్క్ అమరవీరుల స్తూపం నుంచి ఈడి కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరిగింది. ర్యాలీలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి సుమారు 100 కాంగ్రెస్ శ్రేణులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర నాయకత్వంతో కలిసి అమరవీరుల స్థూపం నుంచి నిరసన వ్యక్తం ఈడి కార్యాలయం వరకు భారీ ర్యాలీగా గుజరాత్ కు చెందిన నరేంద్ర మోదీ – అమిత్ షా,అదానీ – అంబానీదేశం పాలిట దుష్ట చతుష్టయంగా తయారయ్యారు. మోదీ అండతోనే సెబీ కుంభకోణంపై ఛైర్మన్ మాధుబి బచ్ రాజీనామా చేయలేదు. స్కాం పై కేంద్రం జేపీసీ వేయలేదు. దీనిపై రాహుల్ గాంధీ పోరాటానికి కోట్లాది కార్యకర్తలం అండగా ఉంటాం దేశ ఆస్తులను కాపాడే బాధ్యత తీసుకుంటాం. సెబీ స్కాం పై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనమైనామలినమైనామాకు అభ్యంతరం లేదు. బీ స్కాం పై బీఆర్ఎస్ వైఖరి ఏమిటో చెప్పాలి. అంటూ ఈడి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ ధర్నా కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,హసన్ పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి.